విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

యువతలో జాతీయ సమైక్యత పెంపొందించాలి: జడ్పి చైర్ పర్సన్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : యువతలోజాతీయ సమైక్యత, మతసామరస్యం,ధైర్య సాహసాలు, సోదర భావంపెంపొందించడమే యువజనఉత్సవాలప్రధాన లక్ష్యమని జిల్లాపరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.గురువారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. జిఈకార్యక్రమలో సెట్నల్సీ ఈవో నాగరాజకుమారి సిబ్బందివిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూతనవదూవరులను ఆశీర్వదించిన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం. వలేటి వారి పాలెం మండలంలోని పోకూరు పంచాయతీ లోని కుమ్మరిపాలెం గ్రామం లో గల్లా మాల్యాద్రి కుమారుడు బ్రహ్మ తేజ, అమూల్య వివాహానికి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఘట్టమనేని చెంచురామయ్య, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, నల్లమోతు రవీంద్ర, నాళం చెన్నకేశవులు మరియు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

నారాయణ ఎంబీఏ"ప్రభంజన్-2023"



విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు : మాజీ మంత్రి పొంగూరు నారాయణ "ప్రభంజన్-2023" సావనీర్ ను ఆవిష్కరించారు. నారాయణ ఎంబీఏ విద్యార్థుల జాతీయ మనేజ్మెంట్ ఫెస్టివల్ ప్రభం జన్-2023 కార్యక్రమం దాదాపువెయ్యి మందితో అనేక రకాల బిజినెస్ పోటీలతో నిర్వహిం చబడింది. దీనిలోబిజినెస్ క్విజ్,యంగ్ మేనేజర్, పవర్పాయింట్ ప్రెజెంటేషన్, అడ్వర్టైజ్ మెంట్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా??పొంగూరు నారాయణ మాట్లాడుతూ విద్యా ర్థుల సర్వతో ముఖాభివృద్ధికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, విద్యార్థుల మార్కెటింగ్ స్కిల్స్ మెరుగు పరచుకోవడానికి స్టూడెంట్ ఫెస్ట్ లుఎంతో ఉపయోగపడతాయని ఈ సంద`ర్భంగా తెలిపారు. మెట్రో నగరాలైన చెన్నై, బెంగళూర్, హైద్రాబాద్ లోని బిజినెస్ స్కూల్స్ లో లభ్య మయ్యే నాణ్యమైన బిజినెస్ ఎడ్యుకేషన్ ను నెల్లూరు వంటి నగరాలకు అందించడంలో "నారా యణ ఎంబీఏ" ప్రముఖ పాత్ర వహిస్తుందని ఈ సందర్భంగా విశదీకరించారు.అనేక రకాలైన వినూత్న కార్యక్రమాలతో" "నారాయణ ఎంబీఏ" 2021-23 బ్యాచ్ ప్లేస్మెంట్ లో అత్యంత అద్భుత ఫలితాలను అందిం చిందని ఎంబీఏ డీన్ డా??గంగినేని ధనుంజయ్ తేలిపారు. విద్యా ర్థుల్లో ఒక్కొక్కరికి 3-4 ఆఫర్లు కంపెనీల నుంచి వచ్చాయన్నారు.నారాయణ ఎంబీఏ ప్రత్యేకతలను గురించి డీన్ డాక్టర్ గంగినేని ధనుంజయ్ మాట్లాడుతూ 'కేస్ స్టడీస్, బిజినెస్ న్యూస్ అనాలసిస్, ప్రోడక్ట్ - మార్కెట్ - కంపెనీ - ఇండస్ట్రీ అనాలసిస్, యూనియన్ బడ్జెట్ విశ్లేషణకార్యక్రమం, కంపెనీల యానివల్ రిపోర్ట్ విశ్లేషణ, అంతర్జాతీయ సదస్సులు, విదేశీ విశ్వవిద్యాలయాల ప్రొఫె సర్ల చే అతిధి ఉపన్యాసాలు నారాయణ ఎంబీఏ ప్రత్యేకతలని డాక్టర్ గంగినేని ధనుంజయ్ ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా?? జి శ్రీనివాసులురెడ్డి,ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి సచివాలయంలో గురువారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్ర మం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. చేవూరి జనార్దన్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మల చేతుల మీదుగా నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలంచర్ల అనురాధ, నాయకులు అన్నా రెడ్డి చంద్రారెడ్డి, వాకా శ్రీని వాసులురెడ్డి, జ్యోతి రామచంద్ర రావు, పులిమి వెంక రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువతలో ఉత్సాహాన్ని నింపుతున్న చెవూరి

విశాలాంధ్ర - జలదంకి : జలదంకి మండలంలోని పలు గ్రామాల యువత వినాయక చవితిని పండు గను ఎంతో భక్తి ,శ్రద్ధలతో జరుపుకునేందుకు సన్నా హాలు ప్రారంభించింది. ఈ క్రమంలో జలదంకి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చేవూరి జనార్దన్ రెడ్డి వద్దకు పలు గ్రామాల నుంచి యువత వస్తున్నారు. తమ తమ గ్రామాలలో వినాయక చవితి పండుగను చేస్తున్నామని కొందరు విగ్రహాలు ఇవ్వాల్సిందిగా జనార్దన్ రెడ్డిని కోరారు. మరికొం దరు అన్నదానానికి సహకరించాల్సి ఉదిగా విన్నవించుకున్నారు. ఈ క్రమంలో జలదంకి మండ లంలోని పలు గ్రామాలలో దాదాపు 15 గణేశుని విగ్రహాలకు అవసరమైన నిధులను చేవూరి జనార్దన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, వాక శ్రీనివాసులు రెడ్డి, పులిమి వెంక రెడ్డి ,దేవరపల్లి రవిచంద్ర ,చందు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ఇచ్చే పోషణ ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న పోషక ఆహారం ఆహారం పై అవగాహన కలిగి ఉండాలని, దామరమడుగు సెక్టార్ సూపర్వైజర్ ఉమా అభిప్రాయం వ్యక్తం చేశారు. కోవూరు ప్రాజెక్టు పరిధిలో పోషణ మాసోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని మినగల్లు మెయిన్ అంగన్వాడీ కేంద్ర`ంలో మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెంచల శ్యామ్ అంగ న్వాడి వర్కర్లు శ్రీదేవి పెంచలమ్మ పద్మమ్మ, ఆయాలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుని కర్మక్రియలకు కురుగొండ్ల

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని సీనియర్ జర్నలిస్టు ఆంధ్రజ్యోతి పాత్రికే యులైన కూరాకు ఆనంద్ ఉత్తరక్రియలు గురువారం జరిగినకార్యక్రమంలో వేంక టగిరి నియేజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్,మాజీ ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ, రాష్ట్ర కార్యాదర్శి గంగోడు నాగేశ్వ రావు మండల నాయకులతో కలిసిఆనంద్ చిత్రపటానికి పూలు వేసి, వారి కుటుంబ సభ్యలను కలిసిపరామర్శించారు. వీరితోపాటు మండల పార్టీఅధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, సైదాపురం మండల అధ్యక్షులు కట్టా మోహనకృష్ణ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, రాష్ట్ర ఎస్సిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శిపచ్చి గర్ల రత్నం, మండల యువత అధ్యక్షు లు భాస్కర్,మండలమహిళఅధ్యక్షురాలురమణమ్మ,తెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు

వాలంటీర్లపై బురదచల్లడం సరికాదు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఓట్ల చేర్పులు, తొలగింపులు వాలంటీర్ల పాత్ర ఏమైనా ఉందాగుర్తింపు కోసం ఇలాంటి చవకబారు ఆరోపణలు తగదురాష్ట్ర ప్రభుత్వం అందచేస్తూ స్వచ్ఛందంగా సేవ చేస్తున్నవాల ంటీర్లపై వెంకటగిరిఎమ్మెల్యేఆనంరామనారాయణరెడ్డి విమర్శలు చేశారని,వారు చేస్తున్నసేవలు రాష్ట్రప్రజ లందరికి తెలుసునని, అటువంటి వాలంటీర్లపై బురద చల్లడం సరికాదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సంగం పీయేసీయస్ కార్యాలయం ఆవరణలో గురువారం మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలందరి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా కృషిచేస్తున్నా మని,ఈ కార్యక్రమం గత సంవత్సరంరోజులుగా కొనసా గుతుందని ఈకార్యక్రమానికి ముందువాలంటీర్లతో, నాయకులతో సమీక్షనిర్వహించుకుంటూవస్తున్నామని అన్నారు.అంతేకాకఆ త్మకూరునియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల నువరిష్కరించేందుకు వాలంటీర్, వీఆంఓలను ప్రతిగడపకు వెల్లిరెవెన్యూసమస్యలను తెలుసకుని జాబి తాలనుసిద్ధంచేయాలని సూచించి ఉన్నామని,వాటినిజిల్లాకలెక్టర్ దృష్టికితీసుకెళ్లిపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ..ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంమున్సిపల్ పరిధిలో ముగిసినప్పుడు అన్నిసచివాల యాల వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని పిలిచి ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కార్యక్రమాన్ని నిర్వ హించామనిఅదే విధంగా సంగం మండలంలో కూడా గడప గడపకు మనప్ర భుత్వం కార్యక్రమం ముగుస్తున్నందున వాలంటీర్లు కార్యక్రమంపై సమావేశంనిర్వహిస్తుండడం జరిగిందిన అన్నారు .సంగం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ఇలా సమావేశం నిర్వహిస్తుంటే ఎలాంటి సంబంధంలేని పక్క జిల్లాలో ఎమ్మెల్యే అయిన ఆనంరామనారాయణరెడ్డి సమా వేశానికి వచ్చి పలు ఆరోపణలు చేయడం జరిగిందని అన్నారు. వాలంటీర్లు, నాయకులు ఓట్లను తొలగిస్తున్నారంటూ ఆరోపణ చేసిన ఆనం రామనారా యణరెడ్డి వాలంటీర్లు, నాయకులకు ఇలా ఓట్లను తొలగించే అధికారం లేదనే విషయం తెలియ కపోవడం శోచనీయమన్నారు. సమావేశాలు నిర్వహిస్తుంటే ఎటువంటి సంబంధం లేని ఆనం రామనారా ణరెడ్డిమమ్మల్ని ప్రశ్నించడం ఏంటన్నారు. సొసైటి కార్యాలయంలో సమావేశాలు నిర్వహించకూడదని మీరు చెబుతున్నారని, కానీ గతంలో మీరు పదేళ్ల శాసన సభ్యునిగా,మంత్రిగా పనిచేసిన సమయంలో సొసైటీ కార్యాలయంలో ఎన్ని కార్యక్రమాలు నిర్వహించారో అందరికితెలుసునన్నారు. ఒక పార్టీలోఉంటూవేరే పార్టీకి ఓటు వేయడం నిజంగా రాజ్యాం గవిరుద్ధమని అన్నారు.ఏరోజుఏపార్టీలోమీరుంటారో తెలియదని,ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీకి మద్దతు ఇస్తారని, ఇలాంటి మీరు వాలంటీర్లను టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేయవద్దని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న గౌరవ వేతనంతో స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వాలంటీర్లపైమీ స్వప్రయోజనాలకోసం ఆరోపణలు చేయడం సరికాదని, గతంలో అనేక సార్లు గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగిందని, మా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏం చేసింది, మన ప్రభుత్వంలో ఎంత సంక్షేమం అందించారో ప్రజలం దరికి తెలిపేందుకు ముందుగానిర్వహించుకునేసమీక్షలను అడ్డుకుని ఇలాంటి ఆరోపణలు చేయడం మీస్థాయికి తగ్గవిషయంకాదనిఇదిమీరుగుర్తుంచుకోవాలన్నారు.

టీడీపీ సానుభూతి ఓట్లు తొలగిస్తున్నారు

ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హాకు వినతి పత్రం అందజేసిన టీడీపీ నాయకులు...

విశాలాంధ్ర -మర్రిపాడు: దొంగ ఓట్లు చేర్చుతూ.. టీడీపీ సానుభూతి పరుల ఓట్లను త్వలగించే ప్రయత్నం నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ప్రారంభించారని, అందుకు అధికారులు అప్ర మత్తగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మర్రిపాడు మండలంలోని టీడీపీ నాయకులు గురు వారం ట్రైని కలెక్టర్ సంజనసిన్హా కు వినతి పత్రం అందించారు. అనంతరం టీడీపీ మండలధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ... బుధవారం సంగం సొసైటీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిఏ మరికొందరు విఆర్ఓలు వాలెంటీర్లతో రహస్య సమావేశం ఏర్పాటు చేసి ఓట్ల చేర్పులు, మార్పులు చేసే విధంగా ప్రణాళికను మాజీ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి అడ్డుకున్నా రన్నారు. నియోజకవర్గంలో అదే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఎవరైనా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజా తీర్పును స్వాగతించాలే తప్ప, దొడ్డి దారిలు, అక్రమ మార్గాలను ఎంచుకోవటం సిగ్గు చేటు అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, ఎలగాల వెంకటేశ్వర్లు, ఆరికట్ల పుల్లయ్య, గంగినేని శ్రీనువా సులు, శాఖాపురం సురేష్, మాదుపూరు చంద్రబాబు, వీరాఘవులు,శ్రీనివాసులు,సుబ్బారాయుడు,బాలకృష్ణ,వెంకటేశ్వర్లు,కొండయ్య తదితరులు పాల్గొన్నారు

విజయ్ కుమార్ పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -లింగసముద్రం : మాజీ ఐఏఎస్ అధికారివిజయ్ కుమార్ గ చేపట్టిన ఐక్యతా విజయ పథం పాదయాత్ర నెల్లూరు జిల్లా నుంచి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి 8 వ తేదీ రాళ్ళపాడు ప్రాజెక్ట్ (లింగ సముద్రం మండలం) మీదగా తాత హెూటల్ జంక్షన్ వద్దకు చేరుకుంటుంది. ఇక్కడితో 600 కి మీ పాద యాత్ర పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని తాత హెూటల్ జంక్షన్ వద్ద శిలా ఫలకం ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం తాత హెూటల్ జంక్షన్ వద్ద బహిరంగ సభ జరు గుతుంది ఇప్పటివరకు పాదయాత్ర లో పాల్గొన్న వారు మరియు ప్రకాశం జిల్లా లోని ప్రజానీకం, మరియు యువత, మహిళలు, రాళ్లపాడు ప్రోజెక్ట్ మీదగా జరిగే పాద యాత్ర లోనూ, తాత హెూటల్ జంక్షన్ వద్ద బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని విజయ్ కుమార్ తెలియచేస్తున్నారు.. సమయానికి అందరూ చేరుకోవాలని విజయ్ కుమార్ కోరారు

గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - మనుబోలు :మనుబోలు మండలం జట్ల కొండూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం లో ఎంపీపీ వజ్రమ్మ, జట్ల కొండూరు ఉపసర్పంచ్ ఆవుల తులసిరాంయాదవ్ చేతులు మీదుగా గర్భవతులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పోషణ మహెూత్సవాల్లో భాగంగా జట్ల కొండూరు అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎంపీపీ వజ్రమ్మ, వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలను గర్భవతులు బాలింతలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. తల్లులు ప్రభుత్వ అందిస్తున్న పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండే బిడ్డలు జన్మనిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ, మడమనూరు సెట్టర్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ అంగన్వాడీల టీచర్లు విజయ,సంతోషమ్మ,రమణమ్మ,సురేఖ,విజయ,సీతారావమ్మ,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

భక్తుల కోలాహలం మధ్య అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరులో నూతనంగా నిర్మించిన అంకమ్మ దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం భక్తుల కోలాహలం,వేద పండితుల మధ్య మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు. ఉదయం 10:47 గంటలకు విగ్రహ ప్రతిష్ట జరిగింది.నిర్ణయించిన ముహూర్తానికి ప్రతిష్ట కార్యక్రమం పూర్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వందలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసి పోయారు. యాగశాలలో వేద పండితులు మంత్రో చ్చారణ జరుపుతుండగా అమ్మవారి దేవాలయం పై కలశ ప్రతిష్టను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చేతులు మీదుగా ఏర్పాటు చేయడం కోసం పెద్ద క్రేన్ ను తీసుకు వచ్చి అందులో ఎమ్మెల్యే,ముగ్గురు పండితులు,మరో టెక్నీషియన్ క్రేన్ పై నిలబడి గుడి శిఖరం పై కలశాన్ని పండితులు మంత్ర పఠనం జరుగుతుండగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ప్రతిష్టించారు. ఈ సన్నివేశాన్ని భక్తులు ఆత్రుతగా చూశారు.

ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ఉదయం 9 గంటలకే ఆలయ ప్రాంగణంలో అడుగు పెట్టారు.ప్రతి విషయాన్ని ఆయన దగ్గరుండి చూశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,మాజీ మున్సిపల్ చైర్మన్ దివి లింగయ్య నాయుడు పాల్గొన్నారు.

పిడతల నాగేశ్వరరావుకు నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - లింగసముద్రం: లింగసముద్రంమండలంలోని చీమల పెంట గ్రామంలో ఇటీవల మరణించిన టిడిపి నాయకులు పిడతలనాగేశ్వరరావు దశదినకర్మకు హాజరై టిడిపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శిపూరిమిట్ల మాల్యాద్రి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి చదలవాడ కొండయ్య, కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, వలేటి వారిపాలెంమండలం తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగుళూరు కొండయ్య, మండల ఎస్సీ సెల్అధ్యక్షులు తాళ్లూరు ముస లయ్య, రొడ్డ నాగేశ్వరరావు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు

విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామం దళితవాడలో ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు తాహసిల్దార్ శివకృష్ణయ్యను గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వారికి రెండు మూడు రోజులు సమయంలో అనుమతులు ఇచ్చేందుకు కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకన్నపాలెం దళితవాడలో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేస్తే తమ పూజలు చేసుకునేందుకు అనుగుణంగా ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్తానయ్య, శ్రీనివాసులు, మస్తాన్ ,పిలేరి ఆంథోనీ, పిలేరి శ్రీనివాసులు తదితరులు

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
BANKING THAT'S #TWICE AS GOOD

స్ట్రెస్డ్ ఎసెట్స్ మేనేజ్మెంట్ బ్రాంచ్,
డి.నం.5-1-679: సురభి ఆర్కేడ్, బ్యాంక్స్ట్రీట్, కోటి.
హైదరాబాద్-500 001. ఫోన్: 040-24651169

అనుబంధం-4-ఎ (నిబంధన 8(6) చూడుము)

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6) కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
(రుణగ్రహీత/హామీదారు యొక్క పేరు చిరునామా) ఎం/ఎస్. సోనాక్, రిజిస్టర్డ్ఆఫీస్: డి.నం: 24/1/1574, 1వ క్రాస్ రోడ్, ఎస్పి బంగ్లా రోడ్, దర్గామిట్ట, నెల్లూరు 524 004 ఎం/ఎస్. సోనాక్, ఫ్యాక్టరీ చిరునామా: సర్వే నెం.278, 499 & 500 ఐనకుర్తి గ్రామం పొదలకూరు మండలం, నెల్లూరు- 524 409. శ్రీమతి కోడూరు నీరజ (సోనాక్లో మేనేజింగ్ పార్టనర్ & హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524004. శ్రీమతి కోడూరు రమ (ఎం/ఎస్ సోనాక్లో భాగస్వామి & హామీదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు విజయ్ మోహన్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్లో హామీదారు & తనఖాదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు సురేష్ కుమార్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్లో హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524 004 నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ కు బకాయి పడిన మొత్తం రూ.50,77,94,660.60 (యాభై కోట్ల డెబ్బైఏడు లక్షల తొంభై నాలుగు వేల ఆరువందల అరవై రూపాయల అరవై పైసలు మాత్రమే) (31.08.2023 నాటికి) లను తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా లాంఛనం గా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖాపెట్టిన/ఆధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా ప్రాతిపదిక'పై తేదీ: 27.09.2023 న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది: **తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు/వివరం:**

ఆస్తి యొక్క పూర్తి వివరాలు: ఆస్తి నెం.1: నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా-నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్-ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా-స్టోన్హౌస్పేట-సబ్ రిజిస్ట్రేషన్-నెల్లూరు రూరల్ మండలం వావిలేటిపాడు గ్రామపంచాయతీ ఏరియా-వావిలేటిపాడు గ్రామం- ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'శ్రీ లక్ష్మీనగర్' పేరుతో ఎల్.పి. నం. 95/2008/డిటిసిపి/ఎస్ఎల్ఆర్ ద్వారా ఇంటి ప్లాట్లుగా మార్చబడిన (ది ఆంధ్రప్రదేశ్ యాక్ట్ నెం.25 ఆఫ్ 1994)- పట్టా నం.లు 337 & 152, సర్వే నం.లు 265/1 & 149/4లో ఉన్న భూమి. (విక్రయ దస్తావేజు పత్రం నం.9299/2007 & 7673/2010) మొత్తం ప్లాట్ల యొక్క విస్తీర్ణం: 704.44 అంకణాలు లేదా 5635.52 చదరపు గజాలు (అక్టోబరు 23, 2017 నాటి ఎంటిడీటీ ప్రకారం) 947.58 అంకణాలు లేదా 7580.67 చదరపు గజాలు.

ప్లాట్ల యొక్క వివరాలు: **ఐటెమ్ నం.1:** 27 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.1 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.8, దక్షిణం: ప్లాట్ నం.2, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇతర స్థలం.
ఐటెమ్ నం.2: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.2 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.7, దక్షిణం: ప్లాట్ నం.3, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.1
ఐటెమ్ నం.3: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.3 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.6, దక్షిణం: ప్లాట్ నం.4, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.2.
ఐటెమ్ నం.4: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.4 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.5, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.3
ఐటెమ్ నం.5: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.6 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.5, పడమర: ప్లాట్ నం.3, ఉత్తరం: ప్లాట్ నం.7
ఐటెమ్ నం.6: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.7 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.6, పడమర: ప్లాట్ నం.2, ఉత్తరం: ప్లాట్ నం.8
ఐటెమ్ నం.7: 29.5 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.8 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.7, పడమర: ప్లాట్ నం.1, ఉత్తరం: ఇతర స్థలం.
ఐటెమ్ నం.8: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.9 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.16, దక్షిణం: ప్లాట్ నం.10, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇతర భూమి
ఐటెమ్ నం.9: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.10 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.15, దక్షిణం: ప్లాట్ నం.11, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.9
ఐటెమ్ నం.10: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.11 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.14, దక్షిణం: ప్లాట్ నం.12, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.10
ఐటెమ్ నం.11: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.12 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.13, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.11
ఐటెమ్ నం.12: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.14 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.13, పడమర: ప్లాట్ నం.11, ఉత్తరం: ప్లాట్ నం.15
ఐటెమ్ నం.13: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.15 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.14, పడమర: ప్లాట్ నం.10, ఉత్తరం: ప్లాట్ నం.16
ఐటెమ్ నం.14: 31.58 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.16 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.15, పడమర: ప్లాట్ నం.9, ఉత్తరం: ఇతర స్థలం.
ఐటెమ్ నం.15: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.17 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.20, దక్షిణం: ప్లాట్ నం.18, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు.
ఐటెమ్ నం.16: 34.66 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.18 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.19, దక్షిణం: గండవరపు కృష్ణారెడ్డి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.17
ఐటెమ్ నం.17: 38 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.19 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: గండవరపు కృష్ణారెడ్డి భూమి, పడమర: ప్లాట్ నం.18, ఉత్తరం: ప్లాట్ నం.20
ఐటెమ్ నం.18: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.20 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం:ప్లాట్ నం.19, పడమర: ప్లాట్ నం.17, ఉత్తరం: రోడ్డు.
ఐటెమ్ నం.19: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.21 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.23, దక్షిణం:ప్లాట్ నం.22, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు.
ఐటెమ్ నం.20: 45 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.22 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.24, దక్షిణం: గండవరపు కృష్ణారెడ్డి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.21
ఐటెమ్ నం.21: 30 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.23 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.24, పడమర: ప్లాట్ నం.21, ఉత్తరం: రోడ్డు.
ఐటెమ్ నం.22: 48.70 అంకణముల విస్తీర్ణపు ఖాళీ భూమి కలిగియున్న ప్లాట్ నం.24 హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: గండవరపు కృష్ణారెడ్డి భూమి, పడమర: ప్లాట్ నం.22, ఉత్తరం: ప్లాట్ నం.23.

ఆస్తి 2: శ్రీమతి కె. రమకు చెందినది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎంజిబి ఫెసిలిటీ మాల్ వెనుక, ఎస్పి బంగ్లా రోడ్, సి.ఎ.ఎస్. నం. 563/3, పాత డి.నం. 24-1/1488, కొత్త డి.నం. 24-1-1574, ప్లాట్ నం.లు 6&7 వద్ద నివాసిత భవనం. విక్రయ దస్తావేజు నం. 14625/2003 ప్రకారం మొత్తం విస్తీర్ణం: 28.375 అంకణాలు లేదా 227 చదరపు గజాలు. (ప్లాన్ ప్రకారం) సరిహద్దులు : తూర్పు: 20 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: కొంత విస్తీర్ణం వి.నాగమ్మకుచెందిన స్థలం & కొంత విస్తీర్ణం కృష్ణమ్మకు చెందిన స్థలం ఉత్తరం: బి.పాపిరెడ్డి & ఓబుల్రెడ్డి యొక్క లేఅవుట్ ప్లాట్లు, దక్షిణం: కొండయ్య ప్లాటు.

ఆస్తి 3: శ్రీ కె. విజయమోహన్ రెడ్డికి చెందినది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం గేట్ రోడ్డు, మిలిటరీ కాలనీ, సి.ఎ.ఎస్. నం.588, ప్లాట్ నం. 112, వార్డ్ నం.24-2, పాత డి.నం. 1091, కొత్త డి.నం. 24-6-589 వద్ద భూమి మరియు భవనం. విక్రయ దస్తావేజు నం. 6786/2002 ప్రకారం మొత్తం విస్తీర్ణం: 266.64 చదరపు గజాలు లేదా 33.33 అంకణాలు లేదా 222.969 చదరపు మీటర్లు. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: ప్లాట్ నం.113లో ఇల్లు, పడమర: ప్లాట్ నం.111 లో ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నం.99లో ఇల్లు,దక్షిణం: లేఅవుట్ రోడ్డు.

(రూ.లక్షలలో)

	ఆస్తి-1	ఆస్తి-2	ఆస్తి-3
రిజర్వు ధర	192.00	96.00	111.00
ఇఎండి మొత్తం	20.00	10.00	12.00
ఆస్తి ఐడీ	IDIBSAMH040521_2	IDIBSAMHLH_11	IDIBSAMHLH_12
ఇ-వేలం యొక్క తేదీ & సమయం	27.09.2023 మ. 12.00 గంటల నుంచి సా. 03.00 గంటల వరకు	27.09.2023 మ. 12.00 గంటల నుంచి సా. 03.00 గంటల వరకు	27.09.2023 మ. 12.00 గంటల నుంచి సా. 03.00 గంటల వరకు

ఆన్లైన్ బిడ్లో పాల్గొనేందుకు మా యొక్క ఇ-వేలం సేవను అందించు సర్వీస్ ప్రొవైడర్ ఎంఎస్టిసి లిమిటెడ్ యొక్క వెబ్సైట్ (www.mstcecommerce.com) ను సందర్శించవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. సాంకేతిక సహాయానికై దయచేసి ఎంఎస్టిసి సహాయ కేంద్రం నం.033-22901004 మరియు సర్వీస్ ప్రొవైడర్ సహాయకేంద్రంలో అందుబాటులో ఉన్న ఇతర నంబర్లకు కాల్ చేయగలరు. ఎంఎస్టిసి లిమిటెడ్లో రిజిస్ట్రేషన్ స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com లను సంప్రదించగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.inలో చూడగలరు. మరియు ఈ పోర్టల్కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్లైన్ నంబర్ '18001025026' మరియు '011-41106131'లో సంప్రదించగలరు.
https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్సైట్లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.

తేదీ : 05-09-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/-అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

యువగళంపై ప్రభుత్వ దాడి దుర్మార్గం

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : చంద్రబాబునాయుడు, లోకేష్ బాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలే కపోతున్న జగన్ రెడ్డిపోలీసుల సాయంతో ప్రతిపక్ష నేతలు,కార్యకర్తలపై దాడులు జరుపుతూ తిరిగి వారిపైనే అక్రమ కేసులుకక్షసాధింపులు బేతం పూడిలో యువగళం క్యాంప్ సైట్ పై పోలీసుల దాడి దుర్మార్గం అధికార పార్టీకి అంటకాగుతున్న పోలీసు అధికారులకు భంగపాటు తప్పదని మాజీ మంత్రి టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డినెల్లూరులో మీడి యాతో మాట్లాడుతూ ఏపీలో స్టేట్ టెర్రరిజం పెరిగిపోయింది నారా లోకేష్బాబు యువగళం పాదయాత్ర 200 రోజులకు పైగా సవ్యంగా సాగిపోతోందిలోకేష్ బాబుకు రక్షణగా ఉన్న వలంటీర్లు, కార్యకర్తలు మరొకరి జోలికి పోయే ప్రసక్తే లేదు వైసీపీ వాళ్లే మా కార్యక్రమాల దగ్గరకు వచ్చి అడ్డుకుం ప్రయత్నం చేస్తున్నారు. దాడులు జరుపుతున్నారు పాద యాత్రకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తిరిగి మావాళ్ల పైనే కేసులు పెడుతు న్నారు. పుంగనూరు, తంబళ్లపల్లి నియోజ కవ ర్గాల్లో చంద్రబాబు నాయుడుకాన్వాయ్పై మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఆయన తమ్ముడు ఆధ్వర్యంలో దాడి జరిగిందిటీడీపీ కార్యకర్తలపై దాడి చేసి తిరిగి మావా ళ్లలోనే 400 మందికి పైగా అక్రమ కేసులు బనాయించారు. వైసీపీ కార్యకర్తల్లో ఒక్కరిపై కూడా కేసు లేదు ఇప్పటికి 160 మందిని నాన్ బెయిల బుల్ సెక్షన్లతో అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్లో ఇతరులు అని పేర్కొని ఏరోజుకి ఆరోజు కొత్త పేర్లు యాడ్ చేసుకుంటూ పోతున్నారు. ప్రతిగ్రామంలోటీడీపీ ముఖ్యనా యకులను నిందితులుగా ఎఫ్ఐ ఆర్లోచేర్చుతున్నారు.పోలీసులు, వైసీపీ నేతల తీరుతో వెయ్యి మందికి పైగా ఊళ్లు వదిలిపెట్టి పోయే పరిస్థితి నెలకొంది ఇప్పుడు బేతంపూడిలో యువగళం పాద యాత్ర సారథి లోకేష్ బాబుకు రక్షణగా వలంటీర్లపై కక్షకట్టారు మా వలంటీర్ల వద్ద కర్రలు లేవు, కత్తులు లేవు, రాడ్లు లేవు, చివరకు పేనా కత్తులు(కోడికత్తి) లేవు అయినా యువగళం క్యాంప్పై అర్ధరాత్రి పోలీసులు దాడి చేసి వలంటీర్లను దౌర్జన్యంగా లాక్కెళ్లారు. యువగళం పాదయాత్రపై రాళ్లు విసిరిన వైసీపీ కార్యకర్తలను మాత్రం పట్టించుకో లేదన్నారు.రాష్ట్రంలో ఎందరో నాయకులు ముఖ్యమంత్రులుగా వ్యవహరించారు..ఏఒక్కరు ఇలా వ్యవహరిం చలేదు రాజకీయాలకోసం ఆస్తులు అమ్ముకున్న కుటుంబం మాది..నాపైనే దొంగతనం, ఫోర్జరీ, దురాక్రమణ వంటి సెక్షన్లతో 8 కేసులు కట్టారు చంద్రబాబునాయుడు, లోకేష్ తో పాటుముఖ్య నాయ కులందరిపైనా అక్రమ కేసులు బనా యించుకుంటూ పోతున్నారు..ఇక సామాన్య కార్యకర్తల పరిస్థితి మరీ బాధాకరం ఏపీలో ఈస్థాయిలో అరాచకాలు జరుగు తుంటే కేంద్ర ప్రభుత్వానికి కనిపిం చడం లేదాఎన్ని అక్రమ కేసులైనాబ నాయించుకోండి. .జైలుకైనా వెళ్తాం కానీ ప్రజల పక్షాన పోరాటం ఆపే ప్రసక్తే లేదు వందల కోట్లు దోపిడీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి మా నాయకులపై విమర్శలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుం దిరైతులకు 24 గంటలూ ఉచితంగా కరెంట్ ఇస్తున్న తెలంగాణలో వ్యవసాయ కనెక్షన్లకు స్మార్టు మీటర్లు బిగించ లేదు..ఏపీలో మాత్రం స్మార్ట్ మీటర్ల ముసుగులో భారీ అవినీతికి తెరలేపారువీరి అక్రమాలను ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నించ కూడదం టసంగంలో వలంటీర్లు, బీఎల్వోలతో మీటిం గులు పెట్టి మరీ టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తుంటే జిల్లా ఉన్నతాధికారులు ఏంచేస్తున్నారు అధికారపార్టీకి అంట కాగే అధికారులకు ఎన్నికల కమిషన్ చేతిలో భంగపాటు తప్పదు అని చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరించారు.

పర్యావరణ సమతుల్యత కాపాడండి: కమిషనర్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: వాయు కాలు ష్యానికి కారణమయ్యే కర్బన ఉద్గారాల వినియోగంపై ప్రజ లంతా చైతన్యం పెంచుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛమైన వాయు పరిస్థితులను పెంపొం దించేందుకు ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలనిసూచించారు. ఈ ర్యాలీలో ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రాజశేఖర్, ఎస్.ఈ సంపత్‌కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సిటీ ప్లానర్ దేవి కుమారి, ప్రసాద్ సచివాలయం కార్యదర్శులు, నగర పాలక సంస్థ ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు కోటారెడ్డి హాస్పిటల్‌లో ఉచిత లివరు స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చెన్నై గ్లోబల్ హెల్త్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ శనివారం ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ వి సాకేత్ తెలిపారు 9వ తేదీ ఉదయం 10 గంటలకు కందుకూరు త్యాగరాజ స్వామి గుడి వద్ద ఉన్న శ్రీమతి వి సుబ్బలక్ష్మి మెమోరియల్ హాస్పిటల్లో క్యాంపు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభిస్తారు ఈ కార్యక్రమ ంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి తోపాటు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్య నిపుణులు డాక్టర్ పివి రజినీకాంత్ గారు పాల్గొంటారని తెలిపారు ఫ్యాటీ లివర్ ఉన్న వారికి ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని డాక్టర్ సాకేత్ తెలిపారు ఈ అవకాశాన్ని కందుకూరు ప్రాంత ప్రజలు ఉపయోగిం చుకోవాలని ఆయన కోరారు.

జాబు రావాలంటే బాబు కావాలి

రాష్ట్ర అభివృద్ధి బాబుకే సాధ్యం : మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు

విశాలాంధ్ర - వరికుంటపాడు : రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాల్సిందేనని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు సూచించారు వరికుంటపాడు మండల పరిధిలోని ఇస్కపల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే ఒక్కొక్కరికి ఏడాదికి 15000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, భవానిపురం మాజీ కార్పొరేటర్ ఏదుపాటి రామయ్య, సర్పంచ్ నాగినేని నర్సమ్మ,మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ,పాకా మహేష్, నాదెండ్ల రాజా, నాగినేని వెంకటేశ్వర్లు, గంగవరపు వెంకటేశ్వర్లు,ఏదుపాటి లక్ష్మయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

వీఆర్ పై చర్యలకు గ్రామస్తుల డిమాండ్

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలంజువ్వలదిన్నెలోగ్రామ రెవెన్యూసహాయకుడిగావిధులు నిర్వహి స్తూగ్రామంలోపలు అక్రమాలకు పాల్పడుతున్న దుగ్గిరాలపెనుగొం డయ్యపై చర్యలు తీసుకో వాలని,లేదంటే ఉన్నతాధికా రులకుఫిర్యాదు చేస్తామని జువ్వలదిన్నెహరిజన వాడగ్రామస్థులు గురువారంబోగోలుతాసిల్దార్ హేమంత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు గతకొంత కాలంగా వీఆర్ఏగ్రామంలోనివీధులనుసైతం ఆక్రమిస్తూఇతరులస్వాధీనంలోని భూమిని అన్యాక్రాం తంచే యడం కుటుంబంలోనిఇద్దరుప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీరేషన్ కార్డునువినియోగించుకోవడం తాసిల్దార్ కార్యా లయంలో పనిచేస్తున్నాననేధీమాతోఅడిగిన వారిపైదౌర్జన్యంచేస్తున్నాడని ఆరోపించారు కిరణ్ వీరప్రసాద్ హనొక్ చందు రమేష్ చిన్న నరసింహం పోలయ్య తదితరులు అర్జీసమర్పించినవారిలోఉన్నారు

బిట్రగుంటరైల్వేస్టేషన్ లోధర్నాను విజయవంతంచేయండి

విశాలాంధ్ర - బిట్రగుంట: బిట్రగుంటరైల్వేఅభివృద్ధికమిటీ పిలుపుమేరకు బిట్రగుంట రైల్వేస్టేషన్లో ఉన్నటువంటి కనీస సౌకర్యాలను తొలగించడంపట్ల బిట్రగుంటరైల్వే అభివృద్ధి కమిటీశు క్రవారం నిర్వహిం చతలపెట్టిననిరసన కార్యక్రమాన్నివిజయవంతం చేయాలనిబిట్రగుంటరైల్వే అభివృద్ధికమిటీ ప్రతిని ధిలు షేక్ నూరుద్దీన్, బత్తల రవిచంద్ర,నూకసానిశ్రీనివాసులు, దాసరిసునీల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గావారు మాట్లాడుతు బిట్రగుంటఖ్యాతినిక్రమంగాతగ్గించే పనిలోరైల్వేశాఖపూర్తిస్థాయిగా నిమగ్నమై ఉం దన్నారు. బిట్రగుంట రైల్వేఅభివృద్ధిబాధ్యతబిట్రగుంట ప్రజలేతీసుకోవాలని బిట్రగుంట రైల్వేపరంగా ప్రగతి సాధిం చడంలో బిట్రగుంటప్రజలపాత్ర కీలకమని అన్నారు బిట్రగుంటప్రాంతపరిసర ప్రాంతప్రజలు ప్రతి ఒక్కరూ శుక్రవారంతలపెట్టిన నిరసనకార్యక్రమానికిహాజరై కార్యక్రమాన్నిజయప్రదం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోవ్యాపార సంఘ నాయకులుపుల్లయ్యానాయుడు సూర్యనారాయణ, ఇమ్మిడిశెట్టి శ్రీనివా సులు, వెంకటేశ్వర్లు,షేక్ షఫీ భాస్కర్ తదితరులుపాల్గొన్నారు.

ఏఎస్ పేటలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏఎస్పేట మండల కేంద్రంలో నిర్మించి ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గురువారం రుక్మిణికృష్ణులకళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరుకు చెందిన వెంకట్రామిశెట్టి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. పూజారి ప్రసాద్ స్వామి రుక్మిణి కృష్ణుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వేదికలో కళ్యాణం నిర్వహించారు. ఉభయ దాతల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కళ్యాణ ఉత్సవంలో చందులూరుపాడు అనుమసముద్రం, ఆత్మకూరు తదితర గ్రామాల కు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేశారు.

33వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - కావలి: గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం పట్టణంలోని 33వ వార్డులో పర్యటించారు. వార్డు ఇంచార్జి అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా అధ్వర్యంలో నేతలు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు.

అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న : మేకపాటి

విశాలాంధ్ర - ఉదయగిరి: అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న అని స్థానిక నియోజకవర్గ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పట్నంలోని ఓఫంక్షన్‌హాల్లో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు లేని విద్య ఎందుకు పనికిరాదన్నారు. తల్లిదండ్రులతో సమానంగా గురువును పూజిస్తామ న్నారు. అలాంటి గురువు నిలబడి కూర్చున్న పిల్లలకి పాఠాలు చెపుతూ ఉంటాడన్నారు. దేశ మొదటి రాష్ట్ర మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణ కూడా ఉపాధ్యాయుడు ఉంటాడు కాబట్టే ఆయన ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. మేమందరం నేడు మనము ఈ స్థాయిలో ఉన్నామంటే అదం తా కేవలం గురువులు పెట్టిన బిక్ష అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వి.సునీత ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా నియమితులయ్యారు. ఈమెకు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా స్థానం దక్కడంతో ఉపా ధ్యాయులు అందరూ కలిసిశాలువా కప్పి, ఆమె ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారులు, మస్తాన్ వలి, తోట శ్రీనివాసులు జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, మండల వైసీపీ కన్వీనర్. మాజీ మండల విద్యాశాఖ అధికారి జి.ఓబుల్ రెడ్డి,అన్ని ప్రైవే ట్స్కూళ్ల కరస్పాండెంట్లు, బోధన సిబ్బంది పాల్గొన్నారు..

ఎస్టీలకు అన్ని సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఐటీడీఏ పీడి

విశాలాంధ్ర - మనుబోలు : గిరిజనులందరికి అన్ని సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఐటీడీఏ పనిచేస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాణి మందా తెలిపారు. గురువారం స్థానిక సచివాలయం-1ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 38 మండలా లలో 1231 గ్రామాల్లో ఎస్.టీలకు ప్రత్యేకంగా ఉన్నప్పటికీ వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అనే విషయం తెలియడం.లేదన్నారు. దీనికోసం కొత్తగా ఐటీడీఏ ఆధ్వ ర్యంలో ప్రత్యేక యాప్ తయారు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికి యానాధులకు చాలా మందికి ఆధార్ కార్డు లేకుండా ఉన్నాయని, నేడు ఆధార్ లేకుండా సంక్షేమ పథకాలు అందే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ చేయడానికి ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ఆర్జిఎస్ లో పని చేసే విధముగా యానాధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటికే ఆధార్ కార్డు లేని యానాధులకు సుమారు 40 వేలమందికి అందించామని,ఇంకా జిల్లాలో లక్ష మందికి పైగా ఆధార్ లేవని భావిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుజిల్లాలో యానాది హౌస్ హెల్డ్ గుర్తించే కార్యక్ర మం చేస్తున్నామని, ఈ కార్యక్రమం పూర్తయితే ఎవరెవరికి సంక్షేమ పథకాలు అందలేదు తెలుసుకొని వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను అందించే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.అనంతరం ఆమె సచివాలయం రికార్డులు పరిశీలించారు.

బిజెపి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి

విశాలాంధ్ర - జలదంకి: బిజెపి పాలనలో దేశంలోని వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని, నిరుద్యో గం పెరి గిపోయి , నిత్యావసరాల ధరలు ఆకా శాన్నంటి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలమూరి వెంకటశివ శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ చేస్తున్న జోడోయాత్ర సంవ త్సరం పూర్తయిన సందర్భంగా గురువారం జలదంకి బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వ హించారు. కాంగ్రెస్ పార్టీ యువకిశోరం రాహుల్‌గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. వింజమూరు మండలంలో రాష్ట్రపార్టీ అధ్యక్షుని ఆధ్వ ర్యంలో పార్టీలో చేరిన వారికి శివశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని వీడిన కుటుంబాలన్నీ, మరలా కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని శివశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

క్షయ నియంత్రణ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: నగర పంచాయతీ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ పి హెచ్ సి లో గురువారం క్షయ ఎయిడ్స్ నియంత్రణ అధికారి ఖాదరవల్లి ఆకస్మిక తనిఖీచేశారు. అనంతరం ఆయన పలు రికార్డులను ల్యాబ్ను మందుల స్టోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరోగ్య కేంద్ర పరిధిలో టీబి నిర్ధారణ పరీక్షలు పెంచాలన్నారు. అందుబాటులో ఉన్న 60 రకాల రక్త పరీక్షలను 172 రకాల మందులను రోగులకు ఉచితంగా అందజేయాలని వైద్య సిబ్బందిని ఆదేశిం చారు. టీబి సోకిన వారిని పరామర్శించి ప్రతినెల మందులు అందుతున్నాయా లేదా అనేదాన్ని పరిశీలిం చాలి. ఈ కార్యక్రమంలో అర్బన్ పిహెచ్సి డాక్టర్ సర్వేపల్లి మనోజ్ సిసి సంసుద్దీన్ అర్బన్ సూపర్వైజర్ కే పద్మ స్టాఫ్ నర్స్ ఎల్టి ల్యాబ్ టెక్నీషియన్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - ఉదయగిరి: విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది గురువారం జీపు జాత కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి హాస్టల్ వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీను మాట్లాడుతూ విద్యా ఉద్యోగ రంగ సమస్యల పరిష్కార డిమాండ్ కొరకు జీపు జాత నిర్వహిస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వాటిని పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయాలని అదేవిధంగా మూసివేసిన బీసీ హాస్టల్లను రీఓపెన్ చేయాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ మాట్లాడుతూ నిరుద్యోగులను యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు కాక వెంకటయ్య, బత్తుల నాగరాజు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

రాధసమేతశ్రీ గోపాలకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకులు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దె లమడు గులో వెలసియున్న శ్రీ రాధాస మేత శ్రీ గోపాలకృష్ణ స్వామి మందిరంలో గురువారం గురువారం కృష్ణాష్టమి సం దర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఆలయ ధర్మకర్తలు, కార్యానిర్వహకులు,శ్రీకి రెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి ప్రత్య క్ష పర్యవేక్షణలో.ప్రదాన ఆర్చకు లు హరిస్వామివేధ మంత్రాల నడుమ ఉదయం పంచామృత అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వ హించారు.మధ్యాహ్నం అన్నదా నం, సా యంత్రం కోలాటం ,విశేష అలంకరణ లతో భక్తులు అ త్యంత వైభవం,నేత్రానందగా స్వామి వార్లను దర్శించు కోన్నా రు.ఈ సందర్భంగా ఆలయ ధ ర్మకర్త మరియు కార్యనిర్వహణ కులు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి తెలి యజెస్తూ.శుక్రవారం శ్రీరాధ స మేత శ్రీ గోపాలకృష్ణ నికళ్యాణ మహెూత్సవం అర్చకుల వేద మం త్రాల మధ్య మేళతాళాలతో అంగరంగ వైభవంగా జరు గుతుందని ఉదయం అమ్మవా ర్లను దర్శిం చుకుని స్వామి, అమ్మావార్ల 10 గంటలకు తిరు కళ్యాణ మహెూత్సవం, అదేవి కృపాకటాక్షములకు పాత్రలు కాగలరని శశిధర్ రెడ్డి తెలియ జెసారు.

రైతు సాధికార సంస్థ సిఈవో రైతులతో ముఖాముఖి

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం గౌరవరం గ్రామంలోని రైతు యలమందారెడ్డి పొలాన్ని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా సీఈవో, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ముఖాముఖి చర్చించారు. ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా రైతు ఆదాయ, వ్యయాలు, ఆరోగ్యం, మార్కెటింగ్ తదితర అంశాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ క్యాడర్ 20 సెంట్ల లో ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, క్యాడర్స్ అందరూ వేసుకొని వారి నెలసరి ఆదాయాన్ని కనీసం రూ.20 వేలు వచ్చే విధంగా చేసుకోవాలని, అదేవిధంగా మీరు మీ తోటి రైతులతో కూడా ఏటియం, ఏ గ్రేడ్ మోడల్స్ సూచించాలన్నారు. ఈ క్షేత్ర సందర్శన చేసినందుకు చాలా ఆనందంగా ఉందని సీఈవో రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డిపిఎం మాల కొండయ్య, బ్రహ్మానంద రెడ్డి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

244 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం భైరవరం సచివాలయం సమీపంలో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా గురువారం గ్రామానికి చెందిన 244 మందిని డాక్టర్లు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా రక్త పరీక్షలు ఈసీజీ చేశారు వీరిలో 148 మంది వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారికి ఉచితంగా మందులు అందజేశారు మరో 96 మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ను గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు నియోజకవర్గ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలు ఏ రాజకీయ నాయకుడు అందించలేదని మొట్టమొదటిసారిగా కాకర్ల సురేష్ అందిస్తున్నాడని ఆయన ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేపర్లవారి పాలెంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ"

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం కావలి రూరల్ మండలం చలంచర్ల పంచాయతీలోని పేపర్లవారి పాలెంలో తెలుగు యువత పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులతో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడు తూ పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరగాలని అట్టడుగున ఉన్న వర్గాలను అభివృద్ధి పదంలో నడిపించాలని చంద్రబాబు భావిస్తున్నారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా భవిష్య త్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రా యాలు సేకరించి వారికి చంద్రబాబు సంతకంతో కూడిన ఒక గ్యారెంటీ పత్రాన్ని ఇవ్వడం జరిగిం దని, ఇందులో చంద్రబాబు ప్రజలకు అందించే పథకాలను పూర్తిస్థాయిలో వివరించారు. అదేవి ధంగా మహాశక్తి మహిళలు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ మహిళలకు బాబు గారు అందించే సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ప్రతి ఇంటికి మహాశక్తి స్టిక్కర్లు అతికిస్తూ... చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

బాబు ష్యూరీటీ-భవిషత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో కురు గొండ్ల

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండ గిలకపాడు గ్రామ పంచా యితీలో బుధవారం రాపూరు మండల తెలుగు దేశం అధ్యక్షుల అద్వార్యాన జాతీయ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికితిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు అంద జేస్తూ, స్థానికులతో కలసిప్రజా వేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధిసంక్షేమాల గురించి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులుజన్ని రమణయ్యతో కలిసి ఇంటింటికి తిరిగి వారికి వివరిస్తూ గడప గడపలో వెంకటగిరి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జివర్యులు కురుగొండ్ల రామకృష్ణ వీరితోపాటు మండలపార్టీ అధ్యక్షులుదందోలు వెంకటేశ్వర్లురెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీలు నువ్వుల శివరామకృష్ణ, కొండ్లపూడి రాఘవ రెడ్డి, యూనిట్ ఇం చార్జీలు పచ్చిగర్ల రత్న య్య, రమణమ్మ, శ్రీధర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, సీనియర్ నాయకులు అమ్మినేని మస్తాన్ నాయుడు ఎఎంఎస్, ప్రధాన కార్యదర్శి తుమాటి పెంచల య్య, మండల నాయకులు భాస్కర్, పరందామా రెడ్డి, రాజా, ఐటీడీపీ కో ఆర్డినేటర్ సాయి, వేమయ్య, బక్కా శంకర్, గిలకపాడు నాయకులు పచ్చ నరేష్, కేతు శ్రీనివాసుల రెడ్డి,చుండు వెంకటేశ్వర్లు నాయు డు, పచ్చ వెంకటేశ్వర్లు నాయుడు, అనిల్, శ్రీనివాసులు నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హేమంత్, సుకుమార్, నాని, తేజ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ, పిన్-524 002

ఫోన్: 88976 28787, Email : cs@sharatindustries.com, వెబ్‌సైట్: www.sharatindustries.com/

33వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు బుక్ క్లోజర్ తేదీల నోటీసు

ఏజీఎం నోటీసులో పొందుపరచిన వ్యాపారాల నిర్వహణకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసీఏ) మే 5 2020 మరియు జనవరి 13, 2021న జారీ చేసిన సర్క్యులర్లు మరియు ఇందుకు సంబంధించి గతంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ సర్క్యులర్") ద్వారా జారీ చేసిన సర్క్యులర్లు (మొత్తంగా "ఎంసీఏ సర్క్యులర్లు"గా చదువకొనునది) మే 12, 2020 నాటి సర్క్యులర్ నం. సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79 మరియు జనవరి 15, 2021 నాటి సెబీ/ హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11మరియు 05 జనవరి, 2023 నాటి సెబీ/హెచ్ఓ/సీఎఫ్‌డి/పీఓడి-2/పి/సిఐఆర్/2023/4 సర్క్యులర్లకు అనుగుణంగా శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల 33వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజీఎం") **2023 సెప్టెంబరు 28, గురువారం ఉ॥ 11:00 గం.లకు** వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర ఆడియో-విజువల్ మీన్స్("ఓవిఏవిఎం") ద్వారా జరుగుతుందని నోటీసు ఇవ్వడమైనది.

ఎంసీఏ సర్క్యులర్లు మరియు కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) నిబంధనలు, 2014, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా ద్వారా సాధారణ సమావేశాలపై జారీ అయిన సెక్రెటేరియల్ ప్రమాణం మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ , 2015 యొక్క రెగ్యులేషన్ 44కు అనుగుణంగా కంపెనీ తన సభ్యులకు ఏజీఎంలో నిర్వహించే ప్రతిపాదిత తీర్మానాలపై ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఏజీఎంలో ప్రతిపాదిత తీర్మానానికి సంబంధించి ఎలక్ట్రానిక్ పద్ధతిలో వారి ఓటు వేసేందుకు కంపెనీ తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సీడీఎస్ఎల్)ని నియమించింది. మరియు వీసీ/ఓఏవీఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనే సభ్యులకు ఇ-ఓటింగ్ సౌకర్యం కూడా కల్పించింది.

బోర్డుల నివేదిక, ఆడిటర్ల నివేదిక మరియు ఇతర పత్రాలతో పాటు ఏజీఎం నోటీసు మరియు 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక నివేదికలను వారి ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న సభ్యులకు మరియు శుక్రవారం, 01 సెప్టెంబర్ 2023. పని గంటల ముగిసే సమయానికి డిపాజిటరీలు నిర్వహించే సభ్యుల రిజిస్టర్ / లాభదాయకమైన యజమానుల రిజిస్టర్‌లో పేర్లు నమోదైన వారికి ఇ-మెయిల్ (కంపెనీ లేదా డిపాజిటరీలనుంచి) ద్వారా పంపబడింది. పైన పేర్కొన్న పత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ **www.sharatindustries.com** లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ **www.bseindia.com** లో కూడా అందుబాటులో ఉన్నాయి.

సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ఆధారాలను ఉపయోగించి షేర్‌హోల్డర్/సభ్యుల లాగిన్ కింద, సీడీఎస్ఎల్ వెబ్‌సైట్ **https://www.evotingindia.com** వద్ద ఏజీఎం నోటీసు మరియు ఇతర సంబంధిత పత్రాలను కూడా పొందవచ్చును.

డీమ్యాట్ రూపంలో లేదా భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యుల కొరకు మరియు వారి ఇమెయిల్‌ను నమోదు చేసుకోని సభ్యుల కోసం ఏజీఎం సమయంలో వీసీ/ఓఏవీఎం మరియు ఇ-ఓటింగ్ ద్వారా ఏజీఎంకి హాజరు కావడం, రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానం ఏజీఎం నోటీసులో వివరించబడింది. కంపెనీ/కేఫిన్‌టెక్ కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్, రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు (ఆర్టీఏ)తో వారి ఇమెయిల్ చిరునామా / పాన్ మరియు ఇతర వివరాలను నమోదు చేసుకోని భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు పై వివరాలను కంపెనీ /ఆర్టీఏకి కి సక్రమంగా పంపడం ద్వారా నమోదు చేసుకోవాలని అభ్యర్థించడమైనది. కంపెనీ/ ఆర్టీఏకి అవసరమైన ఎన్‌క్లోజర్‌లతో పాటు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫారమ్ ఐఎస్ఆర్-1లో నింపబడింది.

తదుపరి ఇంకా మేము తెలియజేయునది ఏమంటే...

i. ఇ ఓటింగ్ విధానం ద్వారా ఏజీఎం వద్ద మరియు రిమోట్ ఇ-ఓటింగ్ కోసం అర్హతను నిర్ణయించే కట్-ఆఫ్ తేదీ అనగా **21 సెప్టెంబరు, 2023 గురువారం** నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించే ప్రయోజిత యజమానుల రిజిస్టర్‌లో (ఒక వేళ డీమెటీరియలైజ్డ్ రూపంలో ఉన్న వాటాల విషయంలో) పేరు నమోదు చేయబడిన వ్యక్తులకు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందటానికి మరియు ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఏజీఎం లో ఓటు వేయడానికి అర్హత ఉంటుంది.

ii. రిమోట్ ఇ-ఓటింగ్ **2023 సెప్టెంబరు 25 సోమవారం ఉదయం 09:00 గంటలకు** ప్రారంభమవుతుంది మరియు **2023 సెప్టెంబరు 27, బుధవారం సా॥ 05:00లకు** ముగుస్తుంది. చెప్పిన తేదీ మరియు సమయానికి మించి ఇ-ఓటింగ్ అనుమతించబడదు.

iii. విసి/ఓవిఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనే సభ్యులకు కూడా ఇ- ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంచబడుతుంది. రిమోట్ ఇ- ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులు, ఏజీఎం వద్ద ఇ- ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి అనుమతించబడతారు.

iv. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న సభ్యుడు అతను/ ఆమె విసి/ఓవిఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనవచ్చును. కానీ కాని ఏజీఎంలో మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడరు.

v. నోటీసు పంపిన తర్వాత కంపెనీ షేర్లను పొంది, కంపెనీ సభ్యుడిగా మారిన మరియు కట్-ఆఫ్ తేదీ నాటికి షేర్లను కలిగి ఉన్న ఏ వ్యక్తి అయినా, helpdesk.evoting@cdslindia.com/cs@sharatindustries.com కు అభ్యర్థన పంపడం ద్వారా వినియోగదారు ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు: అయితే, ఒక వ్యక్తి ఇప్పటికే నమోదు చేసుకున్నట్లయితే సీడీఎస్ఎల్‌తో ఇ-ఓటింగ్ కోసం ఇప్పటికే ఉన్న వినియోగదారు ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను వారి ఓటు వేయడానికి ఉపయోగించవచ్చు. ఈ ఏజీఎం నోటీసును సమాచార ప్రయోజనం కోసం మాత్రమే పరిగణించాలి.

ఏజీఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల విషయంలో లేదా సభ్యులకు ఏజీఎంకు ముందు లేదా జరిగే సమయంలో ఏదైనా సహాయం అవసరమైతే, సభ్యులు శ్రీ రాకేష్ దాల్వి (022-23058738) ని గుర్తించబడిన **helpdesk.evoting@cdslindia.com** వద్ద సంప్రదించవచ్చు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
ఎం. బాల మురుగన్
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియెన్స్ ఆఫీసర్
ఎం.నం: ఏ66115

ప్రదేశము : నెల్లూరు
తేదీ : 06, సెప్టెంబరు 2023